30న ఉమ్మడి జిల్లా ఆర్చరీ పోటీలు

కంఠేశ్వర్, సెప్టెంబర్ 26: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30 న ఉమ్మడి జిల్లాలోని బాల బాలికలకు అండర్ -14,17 విభాగాల్లో ఆర్చరీ పోటీలు నిర్వహించనున్నట్లు నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నాగ మణి తెలిపారు. నిజామాబాద్‌లోని నాగారం గ్రౌండ్స్‌లో ఉదయం 10 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. వివరాలకు 703691 5136 నంబరును సంప్రదించాలని సూచించారు.

స్కేటింగ్ పోటీలు కూడా..

ఉమ్మడి జిల్లాలోని అండర్ -11,14,17 విభాగాల్లో బాల బాలికలకు ఈ నెల 30న స్కేటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్జీఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి నాగ మణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్‌లోని డీఎస్ఏ స్విమ్మింగ్ పూల్ గ్రౌండ్స్‌లో ఉదయం ఏడు గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. వివరాలకు రాంచందర్ 8333 947957 నంబరును సంప్రదించాలని సూచించారు.

నేడు డీఎస్సీ-2008 అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 26 : డీఎస్సీ-2008లో 30శాతం కోటాతో నష్టపోయిన అభ్యర్థులకు ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగాలను ఇవ్వనున్నది. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థుల (ఎస్జీటీ) ధ్రువపత్రాలను ఈ నెల 27 నుంచి అక్టోబర్ 4 వరకు పరిశీలించనున్నట్లు డీఈవో దుర్గా ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్, గెజిటెడ్ ఆఫీసర్‌తో ధ్రువీకరించిన రెండు జిరాక్స్ కాపీలతో ఉదయం 10.30 గంటలకు హాజరు కావాలని సూచించారు. అభ్యర్థుల జాబితాను www.schooledu. telangana. gov.inలో పొందుపర్చినట్లు తెలిపారు.

ఐదుగురు సీఐల బదిలీ

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 26: మల్టీజోన్-1 పరిధిలో ఐదుగురు సీఐలు బదిలీ అయ్యారు. సీసీఆర్‌బీ సీఐ శ్రీనివాస్‌రాజు టౌన్ సీఐగా, ఇక్కడ పనిచేస్తున్న నరహరి ఐజీ కార్యాలయానికి ట్రాన్స్‌ఫర్ అయ్యారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు బోధన్‌రూరల్ సీఐగా బదిలీ కాగా, వెయిటింగ్‌లో ఉన్న రఘుపతి వన్ టౌన్ ఎస్‌హెచ్‌వోగా నియమితులయ్యారు. బోధన్ రూరల్ సీఐగా ఉన్న సురేశ్‌ను ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
దమ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును.

టెండర్ ప్రకటన నెం.59 to 61 _DRM_W_HYB తేది: 24-09-2024 PUB/0949/24

దిగువ తెలిపిన పనుల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 18-10-2024న 15.00 గం.ల వరకు ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం.1, టెండర్ నెం.: 59_DRM_W_ HYB, **పని పేరు:** 2 సంవత్సరాల (2024-26) కాలానికి ADEN/E-I/HYB & ADEN/E-II/ HBY అధికార పరిధిలో గ్రౌండ్ లెవల్ స్టోరేజ్ ట్యాంక్స్/ఓవర్‌హెడ్ ట్యాంక్స్/రూఫ్ ట్యాంక్స్ కలానుగత క్లీనింగ్. **సుమారు విలువ:** రూ. 1,48,67,983, **బయానా:** రూ.2,24,300.

క్ర.సం.2, టెండర్ నెం.:60_DRM_W_ HYB, **పని పేరు:** SC-DHNE సెక్షన్: దూపాడు (DUU)-ట్రెయిన్ ఆపరేషన్స్ సులభతరం చేయుటకు మరియు గూడ్స్ ట్రాఫిక్ డీల్ చేయుటకు రెండు అదనపు లూప్ లైన్స్. **సుమారు విలువ:** రూ.99,40,881, **బయానా:** రూ.1,98,800.

క్ర.సం.3, టెండర్ నెం.: 61_DRM_W_ HYB, **పని పేరు:** SC-MUE సెక్షన్:1) SSE/ P.W/ MED సెక్షన్ పరిధిలో సెస్ రిపేర్. (2024-25 షార్ట్‌లిస్ట్ చేయబడిన సెస్ రిపేర్ వర్క్-86400Cum పార్ట్). **సుమారు విలువ:**రూ.1,12,10,561, **బయానా:** రూ.2,06,100.

డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్‌హైదరాబాద్

నెం. NW/148/WIII/Tender Notice/ 2024-25, తేది: 25-09-2024 PUB/0950/24

టెండర్ వివరాలు **www.ireps.gov.in**లో ఇంతకు ముందే అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-3-056, **అథారిటీ:** కో-ఆర్డ్, టెండర్ విలువ: రూ. 10534900.49, **బయానా:** రూ.202700.00, **పూర్తి చేయు కాలం:** పన్నెండు నెలలు, **పని వివరణ:** పని పేరు- PAU- పూర్ణ స్టేషన్ వద్ద జంక్షన్ టైప్ అరేంజిమెంట్స్ మరియు PAU-AK లైన్‌కు సంబంధించి ఫేవరబుల్ క్రాస్‌ఓవర్ నిమిత్తం ప్రతిపాదన (అనగా UP & DN మెయిన్ లైన్ కామన్ లైన్‌గా). **టెండర్ ఫారం ధర:** రూ.0/-.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-3-056 ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని రైల్వే ట్రాక్ పనులు ట్రాక్ మెయింటెనెన్స్ పని మినహా.

పైన తెలిపిన టెండర్ 16-10-2024న 16.00 గం.కు ముగించబడును.

DEN/Co-ord/NED

NW/148/WIII/Tender Notice/GS/ 2024-25, తేది: 17-09-2024 PUB/0951/24

దిగువ తెలిపిన పని కొరకు ఓపెన్ టెండర్ మరియు టెండర్ వివరాలు **www.ireps.gov.in**లో ఇంతకు ముందే అప్‌లోడ్ చేయబడినవి.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-GS-02, **అథారిటీ:** Dy.CE/GS/NED, **ప్రకటిత టెండర్ విలువ:**రూ.13,13,02,939.30, **బయానా:** రూ. 8,06,500, పూర్తిచేయు కాలం: పన్నెండు నెలలు, **పని వివరణ:** SCR గతిశక్తి: **నాందెడ్ డివిజన్:** J-AWB సెక్షన్‌లో బద్నాపూర్- కర్మాడ్ స్టేషన్స్ (కి.మీ 19.47) మధ్య గేవ్‌రాయ్ వద్ద స్టాండర్డ్ లేఅవుట్ (రెండు లూప్‌లైన్స్) యొక్క కొత్త క్రాసింగ్ స్టేషన్. **టెండర్ ఫారం ధర:** రూ.0/-.

క్ర.సం.1. టెండర్ నెం.T-202425-GS-02, ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు): ఏదేని బ్రిడ్జ్ మరియు ఫౌండేషన్‌లో మట్టిపని అమలు యొక్క ఏదేని సివిల్ ఇంజినీరింగ్ పనులు.

పైన తెలిపిన టెండర్ 18-10-2024న 15.00 గం.కు ముగించబడును.

Dy. చీఫ్ ఇంజినీర్/GS/నాందెడ్

A1219

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

నిజామాబాద్‌లో విద్యార్థుల ఆందోళన

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్

ధర్నా చౌక్ వద్ద ఆందోళన చేస్తున్న యూఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 26 : పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విద్యార్థులు గురువారం ఆందోళన చేపట్టారు. యూఎస్ఎఫ్ఐ (భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ దాదాపు రూ. 8 వేల కోట్ల బకాయిలు ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని ఎద్దేవా చేశారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఇనుప చువ్వల కోసం చెరువులో దిగి ఒకరి మృతి

నందిపేట్, సెప్టెంబర్ 26: నందిపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజ్‌నగర్ దుబ్బకు చెందిన పత్రిక కన్నయ్య (35) ఊర చెరువులో పడి మృతి చెందాడు. ఎస్సై హరిబాబు కథనం ప్రకారం.. బుధవారం ఉదయం 8 గంటలకు ఇంటి నుంచి పనికి వెళ్తానని చెప్పి బయల్దేరాడు. గురువారం ఊర చెరువులో కన్నయ్య మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. గణేశ్ విగ్రహాలకు సంబంధించిన ఇనుప చువ్వల కోసం చెరువులో వెతుకుతుండగా ప్రమాదవశాత్తు మరణించినట్లు ప్రాథమిక అంచనాకు వచ్చిందని ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

ప్రమాదవశాత్తు కాలువలో పడి మహిళ ..

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 26: రూరల్ మండల పరిధిలో ఓ మహిళ ప్రమాదవశాత్తు నిజాంసాగర్ కాలువలో పడి మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. మండలంలోని కొత్తపేట మల్కాపూర్‌కు చెందిన పెద్దోళ్ల లక్ష్మి(49) తన భర్త పెద్దోళ్ల లింగంతో కలిసి నిజాంసాగర్ కాలువలో బట్టలు ఉతకడానికి వెళ్లగా.. ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయింది. గ్రామస్తులతో సాయంతో కాలువలో గాలించగా..కొద్ది దూరంలో మృతదేహం లభించింది. భర్త ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకున్నట్లు రూరల్ ఎస్సై ఆరిఫ్ తెలిపారు.

వాగులో పడి ఆటో డ్రైవర్..

వినాయక్‌నగర్,సెప్టెంబర్26: నగరంలోని మిర్చి కాంపౌండ్ ప్రాంతంలో నివాసం ఉండే ఎర్రం అంజయ్య(45) వృత్తిరీత్యా ఆటో నడుపుతుంటాడు. బుధవారం రాత్రి బోర్గం(పి) గ్రామ పరిధిలో బ్రిడ్జి పక్కన మూత్ర విసర్జన చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి అక్కడికక్కడే మరణించాడు. ఈ విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న నాల్గో టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని పరిశీలించారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

యువకుడి అదృశ్యం

మోర్తాడ్, సెప్టెంబర్ 26: పాలెం గ్రామానికి చెందిన గున్నాల పురుషోత్తం ఈనెల 24న రాత్రి 11.30గంటలకు ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా బైక్‌పై వెళ్లాడు. తిరిగిరాలేదని అతని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. పురుషోత్తం హైదరాబాద్‌లోని దుండిగల్‌లో ఉన్న అన్నారం ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆచూకీ తెలిస్తే మోర్తాడ్ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

చిక్లీ గ్రామానికి చెందిన ఒకరు..

మాక్లూర్, సెప్టెంబర్ 26: మండలంలోని చిక్లీ గ్రామానికి చెందిన దండ్ల వెంకటి ఈనెల 23 నుంచి కనపడుట లేదని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఇంటి నుంచి వెళ్లిన ఆయన ఇప్పటి వరకు తిరిగి రాక పోవడంతో ఆయన తల్లి దండ్ల సాయమ్మ గురువారం ఫిర్యాదు చేసిందని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై పెర్కొన్నారు.

బీజేపీ కార్పొరేటర్లకు పరాభవం!

- ఎస్సీ మోర్చా సమావేశానికి అందని ఆహ్వానం
- సమావేశాన్ని బహిష్కరించిన కార్పొరేటర్లు
- వివక్ష చూపిస్తున్నారని ఆవేదన

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 26: బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులకు పరాభవం జరిగింది. దీంతో ఆ పార్టీకి చెందిన కొందరు కార్పొరేటర్లు సమావేశాన్ని బహిష్కరించారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో గురువారం ఎస్సీ మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎస్సీ మోర్చా నాయకులు హాజరయ్యారు. వీరితోపాటు కార్పొరేటర్లు సాయివర్ధన్, ఉమారాణి, బట్టు రాఘవేందర్ సమావేశానికి హాజరై.. తమను ఈ ఎందుకు ఆహ్వానించలేదని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిని ప్రశ్నించారు. దీనికి ఆయన సమాధానం ఇస్తూ ఆహ్వానం లేనప్పుడు సమావేశానికి ఎందుకు వచ్చారంటూ జవాబిచ్చాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన అర్బన్ ఎమ్మెల్యేకు ఈ విషయం తెలియడంతో కార్పొరేటర్లు సమావేశానికి రావాలంటూ వారిని ఆహ్వానించారు. అందుకు వారు ససేమిరా అన్నారు. ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తమపై వివక్ష చూపిస్తున్నాడని, ఈ విషయాన్ని ఎవరూ పట్టించుకోవడంలేదంటూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ఆవేదనతో కార్పొరేటర్స్ అక్కడి నుంచి వెళ్లిపోయారు. పార్టీలో ఎవరికీ వారే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, కొందరు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పార్టీకి చెందిన కొందరు నాయకులు పేర్కొనడం గమనార్హం.

ముప్కాల్‌లో 'గ్యాంగ్ ఆఫ్ గోపాల్ పేట్'

ముప్కాల్ మండల కేంద్రంలో 'గ్యాంగ్ ఆఫ్ గోపాల్ పేట్' సినిమా షూటింగ్ చిత్రీకరణ గురువారం జరిగింది. గ్రామీణ నేపథ్యంతో కూడిన సన్నివేశాలను చిత్రీకరించామని దర్శక, నిర్మాతలు మధు మల్లంవైవి, శ్రీఫణీంద్ర, మనీశ్‌రెడ్డి తెలిపారు. కోదారి శ్రీనివాస్ సంగీత దర్శకత్వం వహిస్తున్నట్లు తెలిపారు. హీరో నరేశ్, హీరోయిన్ లలితపై బావ, మరదళ్లు సన్నివేశాలను చిత్రీకరించారు. -ముప్కాల్, సెప్టెంబర్ 26

నగరంలో హరితహారం

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 26 : నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గురువారం కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ భవనం సమీపంలో ఆయన మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి, వాటిని మన పిల్లలకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం సమాజంలో ప్రతి పౌరుడు తమ బాధ్యతగా స్వీకరించాలని సీపీ సూచించారు. కార్యక్రమంలో అదనపు డీసీపీలు కోటేశ్వర రావు, శంకర్ నాయక్, సూపరింటెండెంట్లు, సిబ్బంది, ఆర్ఐలు, ఇతర అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

కాపాడిన నిజామాబాద్ రైల్వే పోలీసులు

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 26: భర్త వేధింపులు తాళలేక ఓ మహిళ రైలుకింద పడి ఆత్మహత్యకు యత్నించగా గమనించిన రైల్వే పోలీసులు ఆమెను కాపాడారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లాకేంద్రంలో గురువారం చోటుచేసుకున్నది. నిజామాబాద్ రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపిన ప్రకారం.. కామారెడ్డి జిల్లా మాచారెడ్డికి చెందిన తోమాటి ప్రియాంకకు ఐదేండ్ల క్రితం బాన్సువాడకు చెందిన సంతోష్ తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. కొంతకాలంగా భర్త సంతోష్ వేధింపులకు పాల్పడడంతో తీవ్రమనస్తాపం చెందిన ప్రియాంక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తన తండ్రికి ఫోన్ చేసి తెలిపింది. దీంతో ఆమె తండ్రి వెంటనే బాన్సువాడ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. దీంతో వారు ప్రియాంక మొబైల్ నంబర్‌ను ట్రాక్ చేసి నిజామాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నట్లుగా గుర్తించి ఇక్కడి ఎస్సైకి సమాచారం అందించారు. దీంతో రైల్వే పోలీసులు రవికుమార్, గురుదాస్, సుధీర్, సుప్రియ సదరు మహిళ ఉన్న ప్రాంతాన్ని గుర్తించి ఆమెను కాపాడారు. అనంతరం ఆమెను ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పట్టపగలు తాళం వేసిన ఇంట్లో చోరీ

వినాయక్‌నగర్, సెప్టెంబర్ 26: నగరంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇంట్లో దుండగులు చోరీకి పాల్పడ్డారు. స్థానిక గౌతంనగర్‌కు చెందిన రఘు తన ఇంటి ముందు భాగంలో కిరాణషాపు నిర్వహిస్తున్నాడు. తమ బంధువులు చనిపోవడంతో అంత్యక్రియలకు వెళ్లారు. దీనిని గమనించిన దుండగులు ఇంటి తాళం ధ్వంసం చేసి బీరువాలో ఉన్న నాలుగున్నర తులాల బంగారు నగలతో పాటు రూ.75వేల నగదును ఎత్తుకెళ్లారు. సాయంత్రం ఆయన కూతురు కళాశాల నుంచి తిరిగి వచ్చే సరికి ఇంటి తాళం ధ్వంసం చేసి ఉండడంతో తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. మూడో టౌన్ పోలీసులు అక్కడికి చేరుకొని ఆధారాలు సేకరించారు. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అల్లుడిపై కోపం.. వియ్యంకుడి హత్య

ఖలీల్‌వాడి (మోపాల్), సెప్టెంబర్ 26: నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలంలోని కంజర గ్రామంలో ఒకరు దారుణ హత్యకు గురయ్యారు. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సత్యనారాయణ తన కూతురు భవితను అదే గ్రామానికి చెందిన గోవర్ధన్‌కు వచ్చి వివాహం చేశాడు. భర్త వేధింపులతో ఆమె మూడు నెలల క్రితం ఆత్మహత్యకు పాల్పడడంతో అప్పటి నుంచి అల్లుడిపై సత్యనారాయణ కక్ష పెంచుకున్నాడు. అల్లుడు గోవర్ధన్‌ను హత్య చేయడానికి నలుగురు బంధువులతో కలిసి బుధవారం రాత్రి అల్లుడి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలో గోవర్ధన్ అక్కడ లేకపోవడంతో ఆయన తండ్రి నరహరి (55) కళ్లల్లో కారం చల్లి కర్రలతో తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై యాదగిరి గౌడ్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. నిందితుడు సత్యనారాయణతోపాటు ఇతరులు పరారీలో ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

బస్సులో ఎక్కుతుండగా చోరీకి యత్నం

ఇద్దరు మహిళలపై కేసు

శక్కనగర్, సెప్టెంబర్ 26: బోధన్ పట్టణంలోని గంగామణి అనే మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు చోరీకి యత్నించిన ఇద్దరు మహిళలపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణ సీఐ వెంకట నారాయణ కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం బండపల్లికి చెందిన గంగామణి బంధువులతో పెండ్లి సామగ్రి కొనుగోలు చేయడానికి బోధన్‌కు వచ్చింది. పనులు ముగించుకొని తిరిగి బాన్సువాడకు వెళ్లేందుకు అంబేద్కర్ చౌరస్తాలోని బస్టాండ్‌లో బస్సు ఎక్కుతుండగా వెనక ఉన్న మహిళలు గంగామణి మెడలో నుంచి బంగారు గొలుసును బ్లేడ్‌తో కట్ చేస్తున్నారు. దీనిని గమనించిన కొందరు వారిని పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. గంగామణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

సహకార డెయిరీలకు సమాధి!

- హైదరాబాద్ పాలమార్కెట్‌పై ఆధిపత్యానికి హెరిటేజ్ యత్నం
- సర్కారు ప్రోత్సాహంతో ప్రాంతేతరుల పెట్టుబడులు
- శ్వేత విప్లవానికి బాటలు వేసిన కేసీఆర్ ప్రభుత్వం
- స్వరాష్ట్ర రైతుల పుట్టిముంచుతున్న రేవంత్ సర్కారు
- ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వ్యత్యాసం
- అదే ధరకు సేకరిస్తే రాష్ట్ర పాడి రైతుకు తీవ్రనష్టం

ఈ నెల 23న ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో రోడ్డుపై పాలను పారపోసి నిరసన తెలుపుతున్న పాడి రైతులు

కరీంనగర్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : పాడి రైతు మెడపై ప్రాంతేతరుల కత్తి వేలాడుతున్నది. స్వరాష్ట్రంలో శ్వేత విప్లవానికి కేసీఆర్ ప్రభుత్వం బాటలు వేస్తే.. కాంగ్రెస్ సర్కారు కుట్రల కారణంగా విజయ డెయిరీతోపాటు మిగిలిన కో ఆపరేటివ్ డెయిరీల మనుగడ కూడా ప్రమాదంలో పడే అవకాశం కనిపిస్తున్నది. ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థ రాష్ట్రంలో రూ.200 కోట్లకుపైగా పెట్టుబడితో శామీర్‌పేటలో డెయిరీతోపాటు ఐస్‌క్రీం తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయబోతున్నట్టు తెలుస్తున్నది. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంపూర్ణంగా సహకరిస్తున్నట్టు సమాచారం. రాష్ట్రంలో పాలవిక్రయాల అతి పెద్ద మార్కెట్ హైదరాబాద్. ఇక్కడ రోజుకు 20 లక్షల నుంచి 22 లక్షల లీటర్లకుపైగా డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌కు అనుగుణంగా మార్కెట్‌ను అందిపుచ్చుకోవడంలో విజయ డెయిరీ లాంటివి కాస్త వెనుకబడగా..ఇపుడు ఆ మార్కెట్‌ను ప్రాంతేతర డెయిరీలు ఆక్రమిస్తున్నాయి. హెరిటేజ్, జెర్సీ, అమూల్, నందిని వంటి డెయిరీలు.. స్థానిక డెయిరీలకు మించి మార్కెట్‌లో విక్రయాలు చేస్తున్నాయి. ఒక్క హెరిటేజ్ వాళ్లే రోజుకు హైదరాబాద్‌లో 5 లక్షల లీటర్లకు పైగా పాల విక్రయాలు చేస్తున్నట్టు సదరు రంగంలోని నిపుణులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ సంస్థ పెట్టుబడులు పెట్టి హైదరాబాద్ మార్కెట్ మొత్తం కబ్జా చేస్తే రాష్ట్రంలోని విజయ డెయిరీతోపాటు కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు వంటి వాటి భవిష్యత్‌పై నీలినీడలు కమ్ముకునే ప్రమాదమున్నది.

రైతుల ఆదాయంపై దెబ్బ?

నిజానికి పాడి పరిశ్రమను ఆహ్వానించడం ఎవరూ తప్పుపట్టరు. కానీ సదరు పరిశ్రమతో రాష్ట్రంలోని పాడిరైతులకు వచ్చే ప్రమాదాలను పట్టించుకోకుండా రేవంత్ సర్కారు ముందు కెళ్తున్న తీరుపై విమర్శలొస్తున్నాయి. ఇప్పటికే హెరిటేజ్‌లాంటి సంస్థల దాటికి విజయ డెయిరీ కుదేలవుతుండగా.. ఇపుడు ఇతర కో-ఆపరేటివ్ డెయిరీలకూ ముప్పు పొంచిఉన్నది. దీనికి కారణం తెలంగాణతో పోలిస్తే ఆంధ్రాలో రైతులకు ఇచ్చే ఒక లీటర పాల ధరలో రూ.4 నుంచి రూ.7 వరకు వ్యత్యాసం ఉండడమే. ప్రస్తుతం 3 శాతం ఫ్యాట్ ఉన్న పాలను కరీంనగర్ డెయిరీ లీటర్‌కు రూ. 35.65కు కొనుగోలు చేస్తుండగా.. ఏపీలోని చిత్తూరులో రూ.31.50కు కొనుగోలు చేస్తున్నారు. 3.5 శాతం ఫ్యాట్ ఉన్న లీటర్‌పాలను చిత్తూరులో రూ.33కు కొనుగోలు చేస్తుండగా, కరీంనగర్ డెయిరీ రూ.40.25కు కొనుగోలు చేస్తున్నది. అంటే ఒక్కో లీటర్‌పై రూ.4 నుంచి రూ.7 వరకు తేడా ఉన్నది. అక్కడ తక్కువ ధరకు కొనుగోలు చేసి.. రాష్ట్రంలోని డెయిరీల మార్కెట్‌ను దెబ్బతీసేందుకు సరికొత్త స్కీమ్ పెట్టి లేదా.. ధర తగ్గించి సదరు కంపెనీలు పాలు అమ్మే పరిస్థితులు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే పలు పాల కంపెనీలు ఈ తరహా మార్కెటింగ్‌కు పాల్పడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రాంతేతర డెయిరీల పోటీని తట్టుకోవాలంటే రాష్ట్రంలోని కోఆపరేటివ్ డెయిరీలైన కరీంనగర్, ముల్కనూరు డెయిరీలు కూడా రైతుకు ఇచ్చే పాలసేకరణ ధరను తగ్గించాల్సి ఉంటుంది. పాల ధర తగ్గించకపోతే మార్కెట్ విక్రయాల్లో ఈ డెయిరీలు వెనుకబడిపోయే ప్రమాదమున్నది. తద్వారా డెయిరీలే మూతపడే ప్రమాదమున్నది. అదే జరిగితే కరీంనగర్, మూల్కనూరు డెయిరీ పరిధిలోనే దాదాపు 3 లక్షలకు పైగా పాడి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదమున్నది. ప్రాంతేతర డెయిరీల మార్కెట్‌కు దీటుగా పాలసేకరణ ధరలు తగ్గిస్తే రైతులకు గిట్టుబాటు కావన్నది నిపుణుల అభిప్రాయం. ఆంధ్రాలోని పాడిరైతులకు వచ్చే ఖర్చుతో పోల్చితే.. తెలంగాణలో వాతావారణం, ఇతర మార్పుల నేపథ్యంలో 25 శాతానికిపైగా అదనపు ఖర్చు వస్తుందని పాడిపరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక్కడి రైతాంగానికి సరిపడా రేటు గిట్టుబాటు అయ్యేందుకు కావాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టిపెటాలన్న అభిప్రాయాలు వ్యక్తవుతున్నాయి.

సగం చేపపిల్లలకు సర్కారు కోత

- తొలుత 85 కోట్ల పిల్లల పంపిణీకి ఏర్పాట్లు
- టెండర్ల సమయానికి 40కోట్లకే పరిమితి
- కాంగ్రెస్ ప్రభుత్వం నిధులవ్వకనే ఈ దుస్థితి
- నాలుగుసార్లు టెండర్లు పిలిచినా స్పందన కరువు
- బకాయిలపై ప్రశ్నించిన రైతులకు బెదిరింపులు

హైదరాబాద్, సెప్టెంబర్ 26 (నమస్తే తెలంగాణ): ఉచిత చేపపిల్లల పంపిణీలో ప్రభుత్వం కోత పెట్టింది. సగానికి సగం కోత పెట్టిన ప్రభుత్వం 50శాతం చేపపిల్లల్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. తొలుత 85 కోట్ల చేపపిల్లల పంపిణీకి ప్రణాళికలు రూపొందించిన మత్స్యశాఖ.. టెండర్ల సమయానికి 40 కోట్లకే పరిమితం చేసింది. చేపపిల్లల పంపిణీలో కోతకు ప్రభుత్వం తగినన్ని నిధులు ఇవ్వకపోవడమే కారణమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న నిధులతో 40కోట్లు పంపిణీ చేస్తామని, ప్రభుత్వం నిధులిస్తే మిగిలిన సగం పంపిణీ చేస్తామని స్పష్టం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతియేట 80 కోట్ల చేపల పిల్లల్ని, మరో 10 కోట్ల రొయ్య పిల్లల్ని పంపిణీ చేసేంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాదే చేపపిల్లల పంపిణీకి కోత పెట్టడంపై మత్స్యకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగుసార్లు టెండర్లు పిలిచినా...

ఈ ఏడా